క్లుప్తంగా

ఘర్షణ పడితే.. రౌడీషీట్ ఓపెన్


ఎస్ఐ సయ్యద్ షమీర్ బాషా

రెంటచింతల: గ్రామాల్లో నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా ఘర్షణకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఎస్ఐ సయ్యద్ షమీర్‌బాషా హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడారు. డీజేలకు, ఊరేగింపులకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. బైక్ ర్యాలీలు నిర్వహించకూడదని, లౌడు స్పీకర్లు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం షాపులు రాత్రి 8గంటలలోపు తప్పనిసరిగా మూసి వేయాలని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకలను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

విద్యా వ్యవస్థలో సాంకేతిక విప్లవం



రెంటచింతల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రిన్సిపల్ మోహన్‌తో కలిసి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించి, జీవన నైపుణ్యాలు పెంపొందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడానికి రూ.13,268 విలువైన ట్యాబ్‌ను ప్రతి విద్యార్థికి ఉచితంగా అందచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పేదల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో నాడు–నేడు పథకం ద్వారా కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేసినట్లు ఎంపీపీ తెలిపారు. సీఎం జగన్ విద్యకు మొదటి ప్రాధాన్యం ఇస్తూ అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, గోరుముద్ద వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సర్తాజ్ బేగం, ఎస్.భాగ్యమేరి, బి. పిచ్చయ్య, అమర నాగేశ్వరరావు, విద్యార్థులు తదితరులున్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగించుకోవాలి

గురజాల : గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బత్తుల దేవానంద్ సూచించారు. స్థానిక గ్రంథాలయాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠకులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గతంతో పోల్చితే గ్రంథాలయాల రూపురేఖలు మార్చి, అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ మొదటి అంతస్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ చిన్నసారి శ్రీనివాసరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బ్రహ్మయ్య, గ్రంథాలయ శాఖాదికారిణి సీహెచ్ హిమ భార్గవి తదితరులున్నారు.

చౌక దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



సత్తెనపల్లి: పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు పట్టణంలోని రెండు చౌక దుకాణాల్లో శనివారం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని 14, 21 చౌక దుకాణాలను డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్ తనిఖీ చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పంపిణీని పరిశీలించారు. చౌకదుకాణంలో స్టాక్ బోర్డ్, డీలర్ వివరాలతో కూడిన బోర్డు, లబ్ధిదారుల జాబితాను పరిశీలించారు. డీలర్లు ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కౌన్సిలింగ్ (ఐఈసీ)సర్టిఫైడ్ బియ్యంలో బీ–12, పోలిక్ యాసిడ్ విటమిన్లు ఉంటాయని, ఇవి బాలింతలకు, చిన్న పిల్లలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆయా దుకాణాల్లో వివరాలను నమోదు చేసుకొని డీలర్లు కె.సునీత, వెంకాయమ్మకు సూచనలు చేశారు. సత్తెనపల్లి సీఎస్‌డీటీ అరుణ పాల్గొన్నారు.

వారధిలా పనిచేయాలి

- సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి
- కన్వీనర్లు, వలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వలంటీర్లు వారధిలా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. నగర పంచాయతీలోని సచివాలయం కన్వీనర్లు, వలంటీర్ల ఆత్మీయ సమావేశం స్థానిక విజయ భాస్కర కల్యాణ మండపంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు ఐక్యమత్యంగా ఉండి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి వేలకోట్లు రూపాయలు ఖర్చు చేస్తోందని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు అందించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. పథకాల అమలులో రాజీపడొద్దని, ప్రజల నుంచి అర్జీ వచ్చిన వెంటనే పరిశీలించి పథకాలకు దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల సాంబయ్య, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుబానీ, నగర పంచాయతీ చైర్మన్ షేక్ ఖాదర్‌బాషా, ఎంపీపీ కటకం జయశ్రీ , మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, మాజీ మండల కన్వీనర్ షేక్ జాకీర్ హుస్సేన్, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరుపాగు రాజశేఖర్, వైస్ ఎంపీపీలు కందుల జాను, కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, కౌన్సిలర్లు చాట్ల క్రాంతి కుమార్, నాగుబండి గురువులు, నాయకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు.. ఎమ్మెల్యే పిన్నెల్లి



మాచర్ల: పల్నాడు జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని, కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఆకాంక్షలు వర్ధిల్లే విధంగా దేవుని ఆశీస్సులు లభించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు.. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పిడుగురాళ్ల: గురజాల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు శనివారం తెలిపారు. నూతన సంవత్సరం వేడుకలు జరుపుకుంటున్న ప్రతి ఒక్కరూ.. ఆనందంతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వారు అనుకున్న పనులు పూర్తి అవ్వాలని, లక్ష్యాలను సాధించాలని కోరారు.

టీడీపీ మూకల దాడి..


టీడీపీ కార్యాలయం వద్ద దాడి జరుగుతున్న దృశ్యం


టీడీపీ మూకల చేతిలో గాయపడిన చింతలపూడి బాబు

తీవ్రంగా గాయపడిన చింతలపూడి ట్రస్టు అధినేత సోదరుడు

పిడుగురాళ్ల: చింతలపూడి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు చింతలపూడి శ్రీనివాసరావు తమ్ముడు బాబుపై తెలుగు దేశం పార్టీకి చెందిన కొంత మంది నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద శనివారం దాడి చేశారు. దాడికి సంబంధించి సేకరించిన వివరాల మేరకు.. ఇటీవల చింతలపూడి చారిటబుల్ ట్రస్టు, పల్నాడు హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన అన్న చింతలపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉందని చెప్పారు. ఆయన ఏ పార్టీ తరుపున పోటీ చేస్తారనే విషయాన్ని త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ప్రధాన పార్టీలు తమను సంప్రదించాయని, టిక్కెట్ కేటాయిస్తామని చెప్పినట్లు తెలిపారు. దీనిపై టీడీపీ గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అనుచరులు గుర్రుగా ఉన్నారు. ఇటీవలే నారా చంద్రబాబు నాయుడు, లోకేష్‌లను కలిసి గురజాల రాజకీయాలపై సంప్రదింపులు జరిపారు. అప్పటి నుంచి యరపతినేని శ్రీనివాసరావు ప్రధాన అనుచరుడు సోషల్ మీడియా వేదికగా చింతలపూడి శ్రీనివాసరావు, అతని అనుచరులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెడుతున్నాడు. దీనిపై చింతలపూడి బాబు అతనికి ఫోన్ చేసి అలా పోస్టులు పెట్టటం సరికాదని చెప్పారు. ఈ క్రమంలో టీడీపీ కార్యాలయం వైపు వస్తున్న చింతలపూడి బాబు, అతని అనుచరులపై యరపతినేని ప్రధాన అనుచరులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. టీడీపీ కార్యాలయం వద్ద గొడవ జరుగుతుండటంతో పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుకొని చింతలపూడి బాబును తీవ్రంగా కొట్టి, గాయపరిచారు. దీంతో బాబు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స కోసం చేరారు. ఈ విషయమై సీఐ మధుసూదనరావును వివరణ కోరగా పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎటువంటి కేసు నమోదు కాలేదని తెలిపారు.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

గురజాల: ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యనందించే విధంగా చర్యలు చేపట్టారని ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి అన్నారు. మండల పరిధిలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు శనివారం ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాడు–నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చి, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు వసతి దీవెన, విద్యాదీవెన వంటి పథకాలు అందిస్తూ పేద విద్యార్థులకు ఉన్నత విద్యనందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ధారపు గాంధీ, గ్రామ సర్పంచ్ గనిపల్లి సాగర్, మాజీ సర్పంచ్ ఎం.వెంకయ్య, చలువాది నారాయణ, కె.వీరాంజనేయులు, పాఠశాల చైర్మన్ సాల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ విద్యకు నాంది పలికిన సీఎం జగన్



దుర్గి: ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ విద్యకు నాంది పలికారని పలువురు నాయకులు పేర్కొన్నారు. శనివారం ముటుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 77 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సాయి శంకర్, సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు, ఎంపీటీసీ పసుపులేటి వెంకటరామయ్య, ఎంఈఓ ఎ.సురేష్, హెచ్‌ఎం నజీర్ అహ్మద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ కొల్లి హనుమయ్య, ఎస్ ఏఎంసీ చైర్మన్లు కట్టిబోయిన రవి, టి. ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లరూరల్: విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ట్యాబ్‌లను అందించడం జరిగిందని జడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య పేర్కొన్నారు. మండలంలోని కోనంకి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో జడ్పీ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య మాట్లాడుతూ.. ఇంగ్లీష్ మీడియం 8వ తరగతి నుంచి కల్పించడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు షేక్ కాశింబి, నాగరాజు, ఎంపీటీసీలు నాగిరెడ్డి, మట్టారెడ్డి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ నందిపాటి పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ అన్నపురెడ్డి హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్య అందించడమే సీఎం లక్ష్యం



పిడుగురాళ్ల: విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న కస్తూర్బాగాంధీ పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దీన్, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం


నోట్ బుక్స్ అందుకుంటున్న విద్యార్థులు

సత్తెనపల్లి: సమాజ సేవలో రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం సత్తెనపల్లి డివిజన్ సంయుక్త ఆధ్వర్యంలో 12వ వార్డ్ వాల్మీకి నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం నోట్ బుక్స్ పంపిణీ చేసి, 20 మంది పేదలకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాజ సేవలో రోటరీ భాగస్వామ్యం వహించడం గొప్ప విషయమన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎ. శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్, కన్స్యూమర్ రైట్స్ ప్రతినిధులు పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 11, 12వ వార్డుల కౌన్సిలర్లు బండి రాజ్యలక్ష్మి, లోక కల్యాణి, నాయకులు బండి మల్లికార్జునరెడ్డి, లోక మాధవ, రోటరీ క్లబ్ జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగ సాయిప్రసాద్, అధ్యక్షుడు పాయసం మహేష్ బాబు, రోటరీ క్లబ్ డైరెక్టర్లు సరికొండ రమాదేవి, మాతంగి సాంబశివరావు, ఏపీ కన్స్యూమర్ రైట్స్ ప్రతినిధులు తుమ్మల వెంకటేష్, బి.కమలాకర్, మాతంగి గౌతమ్, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం

- నెల రోజుల్లో ఇళ్ల స్థలాలు
- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి


ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. దాచేపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం అధ్యక్షుడు వినుకొండ అజయ్‌కుమార్ అధ్యక్షతన శనివారం నారాయణపురంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ.. దాచేపల్లి జర్నలిస్టులందరికి నెల రోజుల్లో ఇంటి స్థలాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్థలంతో పాటు ఇంటిని కూడా మంజూరు చేయిస్తామని, జర్నలిస్టుల చిరకాలం ఆకాంక్షను నేరవేరుస్తానని ఆయన తెలిపారు. జర్నలిజం అంటే ఎంతో విలువలతో కూడినదని, జర్నలిస్టులు నాల్గవ స్థంభమన్నారు. అనంతరం జర్నలిస్టులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. జర్నలిస్టులకు గిఫ్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ షేక్ ఖాదర్‌బాషా, వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, వైస్ ఎంపీపీ కందుల జాను, వంగా పద్మావతి, నగర పంచాయతీ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, ప్రెస్ క్లబ్ నాయకులు బలుగూరి నరసింహారావు, మాతంగి రాంబాబు, షేక్ రెహ్మాన్, జాలె అశోక్, కంభంపాటి సాంబశివరావు, గరిణే సాంబశివరావు, మందపాటి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతాన్ని మించిన.. మానవత్వం

హిందూ మహిళకు ముస్లిం సంప్రదాయంలో అంత్యక్రియలు


అనిత అంతిమయాత్ర నిర్వహిస్తున్న ముస్లింలు


ఎం.అనిత(ఫైల్)

దాచేపల్లి : దాచేపల్లి పంచాయతీ రెడ్ల బజారుకి చెందిన మోదుగు శ్రీనివాసరెడ్డి భార్య అనిత(42) అంత్యక్రియలను శనివారం ముస్లిం సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఉద్యోగ రీత్యా శ్రీనివాసరెడ్డి, అనిత దంపతులు హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. ఖురాన్ పట్ల అనితకు అమితమైన నమ్మకం. తాను చనిపోయినా.. ముస్లిం సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు జరిపించాలని కుటుంబ సభ్యులకు చెప్పింది. అనారోగ్యంతో హైదరాబాద్‌లో అనిత చనిపోవటంతో స్వగ్రామమైన దాచేపల్లికి తీసుకొచ్చారు. స్థానిక అంజుమన్ కమిటీ సభ్యులు, ముస్లిం మతపెద్దలతో శ్రీనివాసరెడ్డి సంప్రదించి అనిత అంత్యక్రియలను ముస్లిం సంప్రదాయ పద్ధతిలో జరిపించాలని కోరారు. దీంతో ముస్లిం మతపెద్దలు అంత్యక్రియలు జరిపించారు. హిందూ ముస్లిం భాయి.. భాయి అంటూ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా శ్రీనివాసరావు



అమరావతి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా మండలంలోని అత్తలూరుకు చెందిన బంకా శ్రీనివాసరావు నియమితులయ్యారు. గుంటూరులోని కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నుంచి ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. తనను కమిటీ సభ్యుడిగా నియమించడానికి సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. అత్తలూరు వైఎస్సార్ సీపీ నాయకులు మాదినేని హరిబాబు, దత్ తదితరులు ఆయన్ను అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ సెల్ కమిటీ సభ్యుడిగా బాబు


యాసారపు బాబు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా సత్తెనపల్లి పట్టణంలోని 19వ వార్డుకు చెందిన యాసారపు బాబు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బాబు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా యాసారపు బాబు మాట్లాడుతూ.. జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా తన నియామకానికి కృషి చేసిన సత్తెనపల్లి ఎమ్మెల్యే, భారీ నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



రైతు సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో... రెంటచింతల నర్సరీ ఫామ్



నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

సంధ్యా నర్సరీ
రెంటచింతల
ప్రొ॥ తుమ్మా ఇన్నారెడ్డి
సెల్: 9908339481

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

శ్రీ లక్ష్మీ సరస్వతి నర్సరీ
పాలువాయి జంక్షన్
ప్రొ॥ ఉడుముల సాంబశివారెడ్డి - 6302415654
ప్రొ॥ ఉడుముల శశిధర్‌రెడ్డి - 9555753914

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

GK రెడ్డి నర్సరీ, రెంటచింతల
ప్రొ॥ తుమ్మా మర్రెడ్డి
ప్రొ॥ మాలపాటి రాయపురెడ్డి
సెల్: 7981480179, 9967327748

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

వరలక్ష్మి నర్సరీ
ప్రొ॥ పల్లెర్ల శ్రీనివాసరెడ్డి,యం.నరసింహారెడ్డి
సెల్: 9391241858

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

గాదె మర్రెడ్డి నర్సరీ
ప్రొ॥ జోసఫ్‌రెడ్డి దుర్గింపూడి
శ్రీ మల్లిఖార్జున నర్సరీ
ప్రొ॥ రాచమడుగు నాగేశ్వరరావు
సెల్: 90100 81036

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

శ్రీ శ్రీనివాస నర్సరీ
పాలువాయి జంక్షన్
ప్రొ॥ శౌంటిరెడ్డి చినగురవారెడ్డి, వెన్నా శ్రీనివాసరెడ్డి,
గుంట నరేంద్రరెడ్డి
సెల్: 9866701945, 8074949871

నూతన సంవత్సర శుభాకాంక్షలు
పల్నాడు జిల్లా రైతన్న సోదరులకు,
అధికారులకు, మా శ్రేయోభిలాషులకు
మిత్రులకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

ఫాతిమా నర్సరీ
రెంటచింతల
ప్రొ॥ యాంపాటి ప్రకాశ్‌రెడ్డి
సెల్: 9989954616

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

తేజ నర్సరీ
పాలువాయి జంక్షన్
ప్రొ॥ గోగిరెడ్డి బాలిరెడ్డి.
సెల్: 9989956236

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

ప్రియాంక నర్సరీ
రెంటచింతల, మండాది
ప్రొ॥ ఆదూరి ఇన్నారెడ్డి
సెల్: 98497177276

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

శ్రీ వెంకట పల్నాడు నర్సరీ
రెంటచింతల
ప్రొ॥ ఉమ్మా సైదారెడ్డి
సెల్: 99493514220

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

కవిత నర్సరీ
పాలువాయి జంక్షన్
ప్రొ॥ పి.రాజారెడ్డి, జి.బూర్సురెడ్డి
సెల్: 7286056066, 9642059927

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

శ్రీ లక్ష్మీ మణికంఠ నర్సరీ
రెంటచింతల
ప్రొ॥ నరమాల రామకృష్ణ
సెల్: 9989927430

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

నిత్యా నర్సరీ
పాలువాయి జంక్షన్
ప్రొ॥ తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి - 9492688966
ప్రొ॥ బోయపాటి ఇన్నారెడ్డి - 9491501359

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

J.M.J నర్సరీ
పాలువాయి జంక్షన్
ప్రొ॥ మూలి రాయపురెడ్డి
సెల్: 9866082459

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

వేళాంగణి మాత నర్సరీ
పాలువాయి జంక్షన్
ప్రొ॥ గాదె ఫ్రాంచీస్ రెడ్డి
సెల్: 9000040196

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

పల్లెర్ల అవ్యుక్త్ రెడ్డి నర్సరీ
రెంటచింతల
ప్రొ॥ పల్లెర్ల కోటిరెడ్డి
సెల్: 9849379861

నూతన సంవత్సర శుభాకాంక్షలు
పల్నాడు జిల్లా రైతన్న సోదరులకు,
అధికారులకు, మా శ్రేయోభిలాషులకు
మిత్రులకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

శ్రీ సాయి మణికంఠ నర్సరీ
ముటుకూరు, రెంటచింతల
ప్రొ॥ జిక్కా వెంకట కృష్ణరామారావు 9701968538
ప్రొ॥ జిక్కా పాయిదుర్గా అశోక్‌కుమార్ 8096914247

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

లక్ష్మీ తిరుపతమ్మ నర్సరీ
రెంటచింతల
ప్రొ॥ మనిగండ్ల మల్లిఖార్జునరావు - 9949676691
ప్రొ॥ మద్దిగపు ఈశ్వర్ రెడ్డి - 9951817880

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

యాంపాటి రాయపురెడ్డి నర్సరీ
పాలువాయి జంక్షన్-గురజాల
ప్రొ॥ యాంపాటి ప్రతాప్‌రెడ్డి
సెల్: 9963175917

నూతన సంవత్సర శుభాకాంక్షలు
పల్నాడు జిల్లా రైతన్న సోదరులకు,
అధికారులకు, మా శ్రేయోభిలాషులకు
మిత్రులకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

మయూరి నర్సరీ
పాలువాయి జంక్షన్
ప్రొ॥ మద్దిగపు కృష్ణమోహన్‌రెడ్డి 9908029946
ప్రొ॥ శౌంటిరెడ్డి నర్సిరెడ్డి 9849784868
ZP Vice Chairmen, Guntur

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

శ్రీ శివతేజ నర్సరీ
పాలువాయి జంక్షన్
ప్రొ॥ వెన్నా వెంకటేశ్వరరెడ్డి
ప్రొ॥ దొడ్డా ఆంజనేయులు 9963404963

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

స్రవంతి నర్సరీ
రెంటచింతల
ప్రొ॥ గోగిరెడ్డి పాపిరెడ్డి
సెల్: 9030905944

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

రక్షిత, మేఘన నర్సరీలు
రెంటచింతల
ప్రొ॥ కంది సందీప్‌రెడ్డి - 9959835073
ప్రొ॥ కొమ్మారెడ్డి జోసఫ్‌రెడ్డి - 8106831195
ప్రొ॥ తిరుమలరెడ్డి జోసఫ్‌రెడ్డి - 9505772755

నూతన సంవత్సర శుభాకాంక్షలు
రైతు సోదరులకు, మా కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
ఇవే మా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
2023 HAPPY NEW YEAR

శ్రీ గంగా జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కాళాస్తీశ్వర నర్సరీ
ప్రొ॥ యర్రెద్దు శ్రీనివాసరెడ్డి 9704005849
ప్రొ॥ నవులూరి భాస్కరరెడ్డి 9866499529
Ex.ZPTC

నూతన సంవత్సర సందడి

గురజాల : నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. న్యూ ఇయర్ శోభతో పట్టణంలోని దుకాణాలు, ఫ్యాన్సీ స్టోర్స్, మొబైల్ దుకాణాలు శనివారం కిటకిటలాడాయి. గ్రీటింగ్ కార్డు, కేక్, స్వీట్స్ దుకాణాల్లో ప్రజలు బారులు తీరారు. పలు రకాల స్వీట్లు, కేక్‌లను వ్యాపారులు అందుబాటులో ఉంచారు. వేడుకల్లో భాగంగా పుష్పాలకు డిమాండ్ ఏర్పడింది. శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రధానమైన బొకేలను వివిధ ఆకృతుల్లో ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు.

టీడీపీలో ఫ్లెక్సీల పంచాయితీ..!

- గురజాలలో రెండు వర్గాలుగా టీటీపీ నేతలు
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని, డాక్టర్ చల్లగుండ్ల మధ్య కోల్డ్ వార్
- చల్లగుండ్ల ఫ్లెక్సీలు తొలగించిన యరపతినేని వర్గీయులు


చల్లగుండ్ల శ్రీనివాసరావు ఫ్లెక్సీ స్థానంలో.. యరపతినేని ఫ్లెక్సీ

పిడుగురాళ్ల: గురజాల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీలో రెండు వర్గాల మధ్య కొంత కాలంగా వర్గపోరు నడుస్తోంది. అది నేడు ఫ్లెక్సీల రూపంలో బహిర్గతమైంది. టీడీపీలో ముదురుతున్న వర్గ విభేదాలు నేడు పెద్ద చర్చనీయాంశంగా మారాయి. నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని టీడీపీ నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. గురజాలకు చెందిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణంలో భారీ ఫ్లెక్సీలను పోలీస్‌స్టేషన్, ఐలాండ్ సెంటర్లలో గురువారం రాత్రి ఏర్పాటు చేయించారు. అలానే దాచేపల్లి, గురజాల పట్టణాల్లో కూడా ఈ ఫ్లెక్సీలు దర్శనమించాయి. దీనిని సహించలేని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వర్గీయులు తమ నాయకుడి ఫొటో లేకుండా ఎలా ఫ్లెక్సీలు వేయిస్తారంటూ సోషల్ మీడియా వేదికగా తిట్టుకున్నారు. డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో యరపతినేని శ్రీనివాసరావు ఫొటో లేకపోవటంతో ఆ ఫ్లెక్సీలను తొలగించి, హుటాహుటిన తెల్లవారేసరికి యరపతినేని శ్రీనివాసరావు, చంద్రబాబునాయుడు, లోకేష్ ఫొటోలతో ఆదే స్థానంలో ఫ్లెక్సీలు వెలిశాయి. మొత్తం మీద గురజాల నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ రెండు వర్గాలు చీలిపోయిందని కార్యకర్తలే చెప్పుకుంటున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గురజాల నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే సీటు ఎవరికి దక్కుతుందోనని పెద్ద చర్చనీయాంశంగా మారింది. నిన్న మొన్నటి వరకు యరపతినేని శ్రీనివాసరావు పేరు ప్రస్తావనలో ఉంది. ఇప్పుడు గురజాలకు చెందిన చల్లగుండ్ల శ్రీనివాసరావు ఫ్లెక్సీలు ఏర్పాటు అవడంతో యరపతినేని పై అసహనంగా ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు చల్లగుండ్ల శ్రీనివాసరావుకు మద్దతు తెలపాలనే ఆలోచనలో ఉన్నట్లు రాజకీయ నాయకులు విశ్లేషిస్తున్నారు. అలాగే చల్లగుండ్ల శ్రీనివాసరావు వర్గీయులు, యరపతినేని శ్రీనివాసరావు వర్గీయుల మధ్య రాజకీయ రగడ కొనసాగుతోంది.

సంక్రాంతి తర్వాత రోడ్డు విస్తరణ పనులు

మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

పిడుగురాళ్ల: పట్టణంలోని మాచర్ల బస్టాండ్ నుంచి మసీదు సెంటర్ వరకు గల రోడ్డు విస్తరణ పనులను సంక్రాంతి పండుగ అనంతరం చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ బడ్జెట్ సమావేశం శనివారం నిర్వహించారు. కౌన్సిలర్ గుర్రం అప్పిరెడ్డి మాచర్ల బస్టాండ్ నుంచి మసీదు సెంటర్ వరకు మాత్రమే విస్తరణ పనులా.. ఇంకా ముందుకు వెళ్తారా..? అని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇస్తూ.. రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాలేదని, దుకాణ యజమానులు సంక్రాంతి వరకు సమయం ఇవ్వాలని కోరారన్నారు. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ అనంతరం దుకాణ యజమానులే తొలగించాలని లేదా నోటీసులు జారీ చేసి, తామే రోడ్డు విస్తరణ పనులు చేపడతామని చెప్పారు. కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవరెడ్డి గడప గడప కార్యక్రమానికి అదనపు నిధుల గురించి ప్రశ్నించగా.. అదనంగా తాము ఏమీ కేటాయించకూడదని కమిషనర్ తెలియజేశారు. బ్రాహ్మణపల్లి పట్టణంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాలకు మంచినీటిని అందించేందుకు ఏజండాలో పొందుపరిచినట్లు కమిషనర్ చెప్పగా.. గ్రామంలోని చెరువు నీటినే వాడుకునేందుకు పరిశీలించాలని, లేదంటే అదనపు భారం మున్సిపాలిటీపై పడుతుందని కౌన్సిలర్లు కొక్కెర శ్రీను, కత్తెరపు వాసుదేవరెడ్డి, అన్నెం పద్మావతి చెప్పారు. నిధులన్నీ మెడికల్ కళాశాల కాంట్రాక్టర్లే చూసుకుంటారని కమిషనర్ తెలిపారు. జగనన్న కాలనీలో స్టోన్ ప్లాంటేషన్, సైట్ లెవెలింగ్ చేసేందుకు మొత్తం రూ.20 లక్షల నిధులు ఖర్చు అవుతాయని కమిషనర్ తెలిపారు. తమ వార్డుల్లో తాగు నీరు సక్రమంగా రావడం లేదని కౌన్సిలర్లు అజ్మీర శారద, మేరి కుమారి సమావేశంలో తెలిపారు. త్వరలతోనే మొండి గేటు వద్ద బోర్ వేయడం జరుగుతుందన్నారు. అయ్యప్ప నగర్ నుంచి కొండమోడు వరకు 42 ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, వీధి లైట్ల ఏర్పాటుకు నిధులు కేటాయించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ముందుగా కౌన్సిలర్ రొక్కం అనంతలక్ష్మీ భర్త రొక్కం మదుసూధన్‌రెడ్డి మృతికి సంతాపం తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దీన్, కౌన్సిలర్ కొక్కెర శ్రీనివాసరావు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సురక్షిత నీరు అందిస్తాం


జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. క్రోసూరు పట్టణంలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత తాగునీటిని అందించేందుకు శుక్రవారం రూ.1.49 కోట్లతో జలజీవన్ మిషన్ పనులకు ఆయన శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు రూ.6 కోట్లు ఖర్చు చేసి కొంత మేర ఇంటింటికీ కుళాయిలు అందించామన్నారు. ప్రస్తుతం పట్టణం మొత్తం కుళాయిలు ఇచ్చేందుకు నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. వీటితో క్రోసూరులోని అన్ని ఇళ్లకు కుళాయిలు ద్వారా సురక్షిత తాగునీరు ఇచ్చేందుకు త్వరితగతిన పనులు చేయాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కాశీరెడ్డి , ఏఈ శివకుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో పి.శివరామయ్య, ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు షేక్ జమీలా, గ్రామ సర్పంచ్ మల్లా చందమామ, మండల కన్వీనర్ వెలది అప్పారావు, పాశం శ్రీనివాసరెడ్డి, కాల్వపల్లి ఏసురెడ్డి, అనుముల కోటిరెడ్డి, ఉప సర్పంచ్ షేక్ మస్తాన్ ,తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, గార్లపాటి దాసు, నారు శ్రీనివాసరెడ్డి, షేక్ గఫూర్, దుగ్గిఏడుకొండలు, చిల్కా రవి, దాసయ్య, డాక్టర్ షరీఫ్, గంజినబోయిన శ్రీనివాసరావు, రోశయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు నూతన పింఛన్ల పంపిణీ

అమరావతి: స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూలులో ఆదివారం లబ్ధిదారులకు కొత్త పింఛన్ల పంపిణీతో పాటు పెంచిన నగదు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మాధురి తెలిపారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యుడు నంబూరు శంకరరావు పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొనాలని ఆమె కోరారు.

వృద్ధురాలికి ఆసరా

సత్తెనపల్లి: పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి ఓ వృద్ధురాలికి స్థానికులు ఆసరా కల్పించారు. సాదువమ్మ హాస్టల్ సమీపంలో అరుగు మీద ఉన్న వృద్ధురాలని గమనించి ప్రశ్నించగా.. ఎవరో తీసుకొచ్చి అక్కడ దించేసి వెళ్లిపోయారని, తనకు ఏ దిక్కు లేదని చెప్పడంతో ఆమెను స్థానిక మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమంలో చేర్పించారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

క్రోసూరు: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) క్రోసూరు శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో ఏసురత్నం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు కూరాకుల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సాతులూరి రాఘవ, మండల అధ్యక్షుడు పి.ఆంథోని, ప్రధాన కార్యదర్శి రవికాంత్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు టి.నాగమల్లేశ్వరమ్మ, వై.రాంబాబు, డి.ధర్నారావు పాల్గొన్నారు.

260 మద్యం సీసాల పట్టివేత

అచ్చంపేట: తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం సీసాల్ని తరలిస్తున్న ఇద్దరిని మండలంలోని మాదిపాడు చెక్ పోస్టు వద్ద శనివారం అదుపులోకి తీసుకున్నట్లు అచ్చంపేట ఎస్‌ఐ కె.పాల్ రవీంద్ర తెలిపారు. చిగురుపాడుకు చెందిన పోలిశెట్టి చెంచయ్య, అచ్చంపేటకు చెందిన షేక్ అబ్దుల్ రసూల్‌ను అరెస్టు చేసి, 260 మద్యం సీసాల్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన మద్యం విలువ రూ.1.25లక్షలు ఉండవచ్చని పేర్కొన్నారు. నిందితులు ఇద్దరిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహించడం, మద్యం అక్రమ రవాణా చేయడం, కాపుసారా కాయడం నేరమని చెప్పారు. వీటికి పాల్పడే వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గ్రంథాలయం గదుల పరిశీలన

సత్తెనపల్లి: పట్టణంలోని వైఎస్సార్ మెమోరియల్ శాఖ గ్రంథాలయం కింది భాగంలో మూడు గదులను, లక్కరాజు గార్లపాడు బస్‌స్టాప్ సెంటర్‌లో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం భవనాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బత్తుల దేవానంద్ శనివారం పరిశీలించారు. శాఖ గ్రంథాలయం కింది భాగంలో ఉన్న మూడు గదులకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు, అలాగే గార్లపాడు బస్‌స్టాప్ సెంటర్‌లో ఉన్న గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరిందని..దానిని పడగొట్టించనున్నట్లు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ రెండింటిని పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బ్రహ్మయ్య, గ్రంథాలయ అధికారిని వాణి, సిబ్బంది, ఉన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

సత్తెనపల్లి: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ న్యాయవాది బీఎల్ కోటేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు.. కార్మికులకు చట్టాలపై చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకట లక్ష్మి అధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం న్యాయ అవగాహన, విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంక్షేమ చట్టాలు, లోక్ అదాలత్, న్యాయ విజ్ఞాన సదస్సు ప్రాముఖ్యత, ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. సదస్సులో పారా లీగల్ వలంటీర్లు షేక్ సుభాని, షేక్ ఖాజా వలి, డిపో మేనేజర్ విజయ్ కుమార్, ప్రత్యూష, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ



నరసరావుపేట రూరల్: ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం (పీఎంజీకేఏవై) ద్వారా కార్డుదారులకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు ఆర్డీఓ శేషిరెడ్డి తెలిపారు. మండలంలోని రావిపాడు గ్రామంలోని రెండు రేషన్ దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. రావిపాడులోని మరో రేషన్ దుకాణాన్ని డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్, లింగంగుంట్లలోని రెండు రేషన్ దుకాణాలను డీఆర్‌ఓ వినాయకంలు తనిఖీ చేశారు. పీఎంజీకేఏవై పథకం కార్డుదారులతో అధికారులు మాట్లాడారు. రేషన్‌బియ్యాన్ని సక్రమంగా సరఫరా చేస్తున్నారా, ఇంటివద్దకు వచ్చి అందిస్తున్నారా అనే విషయాన్ని కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్‌కార్డులోని ఒక్కో కుటుంబసభ్యునికి ఐదు కేజీల బియ్యాన్ని పీఎంజీకేఏవై పథకం ద్వారా ఉచితంగా సరఫరా చేస్తున్నట్టు వారు తెలిపారు.

కార్యకర్తలే వైఎస్సార్ సీపీకి వెన్నుదన్ను

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: కార్యకర్తలే వైఎస్సార్ సీపీకి వెన్నుదన్ను అని గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సత్యసాయిబాబా కల్యాణ మండపంలో శనివారం వలంటీర్లు, వార్డు కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కొంత మంది సీనియర్ నాయకులకు సచివాలయ కన్వీనర్లుగా అవకాశం కల్పించినట్లు తెలిపారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఒకరికి ముందు, మరొకరికి వెనుక పదవులు దక్కుతాయని, పార్టీ ఎప్పుడూ కార్యకర్తలను మరిచిపోదని, వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే వెన్నుదన్ను అని స్పష్టం చేశారు. అన్ని కార్యక్రమాలకు కన్వీనర్లు తప్పనిసరిగా హాజరై ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయా..? లేదా..? అని తెలుసుకోవాలన్నారు. వీరి ద్వారా మరింత మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అబద్ధపు హామీలు, జన్మభూమి కమిటీలు చేసిన ఘోరాలు రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనన్నారు. మళ్లీ ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వస్తే.. జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేస్తాం, వలంటీర్లను తీసివేస్తామని ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో జన్మభూమి కమిటీల వల్ల ఎవరికైనా లబ్ధి చేకూరిందా అని ప్రశ్నించారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హతే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు ప్రజల ఇంటి వద్దకే అందిస్తున్నారని కొనియాడారు. ఈ ఒక్క అంశమే.. చంద్రబాబును మళ్లీ రాష్ట్ర ప్రజలు ఇంట్లో కూర్చొబెట్టేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఎండీ గఫార్, కుందుర్తి గురవాచారి, మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, డీఈ సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలి

ముప్పాళ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లోని ఉపాధి కూలీల జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జాబ్‌కార్డు ఉన్న వారంతా తమ ఆధార్ కార్డును అందించి సిబ్బందికి సహకరించాలన్నారు. కార్డు దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామంలోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది ద్వారా గాని, గ్రామ సచివాలయంలోను ఆధార్ అనుసంధానం చేసుకోవచ్చన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

నకరికల్లు: స్థానిక సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు, దేచవరంలోని రక్షిత మంచినీటి పథకానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ రూఫస్ డానియేల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పథకాలకు విద్యుత్ బకాయిలు పేరుకుపోయి ఉన్న నేపథ్యంలో సరఫరా నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెల్లింపులపై స్పష్టత ఇవ్వడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు.

ముక్కోటి పూజలకు ఏర్పాట్లు సిద్ధం



రాజుపాలెం: మండల కేంద్రంలోని రాజుపాలెం గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన సంవత్సరం, 2వ తేదీ ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలకు సిద్ధమైంది. ముక్కో టి ఏకాదశికి స్వామిని దర్శించుకునే భక్తులకు దేవస్థానం ఉత్తరద్వారా తెరిచి అన్ని హంగులతో అలంకరించినట్లు దేవస్థానం కమిటీ చైర్మన్ పొత్తూరి వెంకట రమణ సుబ్బారావు దంపతులు శనివారం తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకునే వారు ముందుకు దేవస్థానం కమిటీకి తెలియజేయాలని చెప్పారు. ముక్కోటి ఏకాదశి రోజు గో పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కావున భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

ఆదర్శమూర్తి బూసి సుబ్బారావు

సత్తెనపల్లి: కమ్యూనిస్టుగా, న్యాయవాదిగా కడవరకు పేదలకు సాయం చేసి ప్రజల మన్నలు పొందిన ఆదర్శ మూర్తి దివంగత బూసి సుబ్బారావు అని సీనియర్ న్యాయవాది పక్కాల సురిబాబు పేర్కొన్నారు. దివంగత న్యాయ వాది, సెంట్రల్ నోటరీ, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్)రాష్ట్ర నేత బూసి సుబ్బారావు 5వ వర్ధంతి సభ శనివారం సత్తెనపల్లి బార్ అసోసియేషన్ హాల్‌లో అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా బూసి సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ సైదా, న్యాయ వాదులు నరిశేటి వేణుగోపాల్, అంకాళ్ళ వెంకటేశ్వర్లు, కళ్ళం వీరభాస్కర రెడ్డి, బీఎల్ చిన్నయ్య, గంగూరి అజయ్ కుమార్, మాదంశెట్టి వేదాద్రి, రాజవరపు నరసింహ రావు, అబ్దుల్ రహీం, జె.విజయ్ కుమార్, వీరయ్య, మన్నెం వెంకటేశ్వరరావు, ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఏ సుభాని, ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు కంభాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

వినుకొండ(నూజెండ్ల): గోవా రాష్ట్రం నుంచి అక్రమంగా తయారైన మద్యాన్ని తరలిస్తున్న ఇరువురు నిందితులను ఎస్‌ఈబీ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్‌ఈబీ ఏఈఎస్ దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.... గోవాలో తయారైన మద్యాన్ని రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాలీ ఆటోలో తరలిస్తున్న యువకులను వినుకొండ రూరల్ మండలం ఏనుగుపాలెం వద్ద పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 84 మద్యం సీసాలతోపాటు రెండు ద్విచక్రవాహనాలు, ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఈబీ ఏఈఎస్ తెలిపారు. మీడియా సమావేశంలో ఎస్‌ఈబీ సీఐ విజయభాస్కర్, ఎస్‌ఐ నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

భైరి నరేష్‌ను అరెస్టు చేయాలి

అచ్చంపేట: అయ్యప్పస్వామిని కించేపరచే విధంగా మాట్లాడి, హిందువుల మనోగతాన్ని అవమానపరచిన భైరీ నరేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని అయ్యప్పస్వామి భక్త బృందం డిమాండ్ చేసింది. నరేష్ వ్యాఖ్యల్ని నిరసిస్తూ శనివారం అయ్యప్ప స్వాములు అచ్చంపేటలో నిరసన తెలిపారు. మతాన్ని రెచ్చగొట్టి, కించపరచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు వంకాయలపాటి ఆచారి, తిమ్మిశెట్టి రాంబాబు, సూదా సదాశివ రావు, గంజినబోయిన రామచంద్రరావు, నీలకంఠేశ్వరరావు, అందెల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నరేష్‌ను చట్టపరంగా శిక్షించాలి

సత్తెనపల్లి: అయ్యప్ప స్వా మిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణకు చెందిన భైరి నరేష్ ను చట్టపరంగా వెంటనే శిక్షించాలని సత్తెనపల్లి నారాయణ నగర సంకీర్తన, అయ్యప్ప స్వామి భక్త సమాజం, గణేష్ యూత్ సభ్యులు, హిందూ బంధువులు శనివారం గీతా మందిరం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐ యు.శోభన్ బాబుకు నరేష్ పై ఫిర్యాదు అందజేశారు. అనంతరం అయ్యప్ప స్వామి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్పస్వామి భక్తులు, నారాయణ సేవా సమితీ సభ్యులు, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా నరేష్ వ్యవహరించాడన్నారు. నరేష్ వ్యాఖ్యల వెనుక గల వ్యక్తులు, సంస్థలను గుర్తించి వారిపై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, చలువాది చిన్న సత్యనారాయణ, జెమిలి రాధాకృష్ణ మూర్తి, దేవరశెట్టి రవి కుమార్, అన్నం రమణ ఉన్నారు.

జలజీవన్ మిషన్ ద్వారా సురక్షిత నీరు సరఫరా



సమావేశంలో మాట్లాడుతున్న జలజీవన్ మిషన్ కో-ఆర్డినేటర్ సుబ్బయ్య

88త్యాళ్లూరు(క్రోసూరు): జలజీవన్ మిషన్ ద్వారా అందించే తాగునీరు ఎంతో సురక్షితమైనదని కో-ఆర్డినేటర్ జడ సుబ్బయ్య తెలిపారు. 88 త్యాళ్లూరులోని సచివాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జలజీవన్ మిషన్ ద్వారా అందిస్తున్న సురక్షిత తాగునీటి గురించి వివరించారు. గ్రామంలో మూడు ప్రాంతాల్లో ఉన్న బోరు నీటిని, ఇతర బావుల్లోని నీటిని పరీక్షలు చేసి చూపించారు. ఫ్లోరైడ్, పీహెచ్ శాతంపై అవగాహన కల్పించారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రభుత్వం ఇచ్చే నీటి నమూనాను ప్రజలకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో 88త్యాళ్లూరుకు జలజీవన్ మిషన్ ద్వారా సురక్షిత తాగునీరు అందించనున్నామని, అందుకు గాను రూ.80 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆదేశాలతో త్వరలో అధికారులు పనులు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కె.వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి పి.రమేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఆర్. కీర్తన, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరంలో అన్నీ శుభాలే జరగాలి: మేయర్



కేకును కట్ చేస్తున్న మేయర్ కావటి, డిప్యూటీ మేయర్లు

నెహ్రూనగర్: నూతన సంవత్సరంలో నగర ప్రజలకు అన్నీ శుభాలే జరగాలని మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు ఆకాంక్షించారు. నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ టౌన్ ప్లానింగ్, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో శనివారం నూతన సంవత్సర వేడుకల్ని నిర్వహించారు. మేయర్ కేక్ కట్ చేసి సిబ్బందికి, కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022లో కొందరికి ఒడుదుడుకులు ఎదురైనా, 2023లో అన్నీ శుభాలే జరగాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలియజేశారు. గతంలో ప్రతి నెలా సమయానికి వేతనాలు అందేవి కావని, నేడు ఎన్నడూ లేనివిధంగా రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా ఒకటో తేదీన అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దేనని తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, షేక్ సజీల, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, నేత తోట ఆంజనేయులు, యూనియన్ నాయకులు ఈదులమూడి మధుబాబు, రవిశంకర్, చందు, కోటి, సుమన్, ఈశ్వర్ నాయక్, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 2023 సంవత్సర క్యాలెండర్, డైరీ, వీసీ హ్యాండ్ బుక్‌ను శనివారం వీసీ పి. రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా అవార్డుల గ్రహీతల చిత్రాలు, సందేశాలతో క్యాలెండర్‌ను రూపొందించినట్లు చెప్పారు. యూనివర్సిటీ సమగ్ర సమాచారంతో డైరీ, గత మూడు సంవత్సరాలుగా సాధించిన ర్యాంకులు, అవార్డుల, సర్టిఫికెట్లు వివరాలతో హ్యాండ్ బుక్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. రెక్టార్ పి. వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బి. కరుణ, సీడీసీ డీన్ మధుబాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



పట్నంబజారు: తూర్పు నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం నేతలు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. రెండో డివిజన్ మణిపురం బొర్రా నాగేశ్వరరావు నగరపాలక సంస్థ పాఠశాల్లో కార్పొరేటర్ మర్రి అంజలి, నియోజకవర్గ మహిళా నేత షేక్ నూరి ఫాతిమా విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు జిలాని పాల్గొన్నారు.

- 12వ డివిజన్ డివిజన్ కింగ్ హోటల్ ప్రాంతంలో కార్పొరేటర్ ఖాజామొహిద్దీన్ చిష్టి ఆధ్వర్యంలో పార్టీ మహిళా నేత నూరిఫాతిమా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ నేతలు పాల్గొన్నారు.

పోలీస్ అధికారుల సంఘ కార్యక్రమాలు విస్తృతం

నగరంపాలెం: ఈ ఏడాది నుంచి సంఘం తరపున కార్యక్రమాల్ని విస్తృతంగా చేపడతామని ఏపీ విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ తెలిపారు. బృందావన్ గార్డెన్స్‌లోని సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాదిలో మరణించిన సంఘ సభ్యులకు నివాళులర్పించారు. సంయుక్త కార్యదర్శి డీవీఎస్ఎస్ మూర్తి, కోశాధికారి యు.మాణిక్యాలరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గడప గడపలో సంతోషం వెల్లివిరియాలి

పట్నంబజారు: గుంటూరు జిల్లా ప్రజలకు శాసన మండలి సభ్యుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రతి ఇంటిలో ఆరోగ్యం, ఆనందాన్ని రెట్టింపు చేయాలని, గడప గడపలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

అనుమతి లేకుండా ఫ్లెక్సీలు కట్టడం నేరం : డీఎస్పీ



మాట్లాడుతున్న డీఎస్పీ ఆదినారాయణ

అచ్చంపేట: అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు కట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, సభలు, సమావేశాలు నిర్వహించడం నేరమని సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణ తెలిపారు. ఆయన శనివారం అచ్చంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. అనుమతులు లేకుండా పబ్లిక్ ప్రదేశాల్లో రాజకీయ సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, నిరసనలు తెలపడం వంటి చర్యలకు పాల్పడవద్దని నేతలకు సూచించారు. ఇతరుల్ని కించపరచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి వ్యక్తులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట అచ్చంపేట ఎస్‌ఐ కె.పాల్ రవీంద్ర ఉన్నారు.

విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రయ్య

అచ్చంపేట: విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య తెలిపారు. స్థానిక ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం ఆయన 8వ తరగతి విద్యార్థులు 80మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులంతా సాంకేతికంగా ఎదగాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని వినియోగించుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణకుమారి, ఎంపీపీ భూక్యా రజనీ కృష్ణా నాయక్, ఉప ఎంపీపీ గంగసాని బాబు, సర్పంచ్ కంబాల వీరబాబు, మాజీ సర్పంచులు తుమ్మా చిన్నపరెడ్డి, నెల్లూరి చంద్రబాబు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి చినయల్లమందయ్య, లిడ్‌క్యాప్ డైరెక్టర్ ఎక్కిరాల మురళి, పీఎంసీ చైర్మన్ రత్నం, ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు, అచ్చంపేట పార్టీ కన్వీనర్ సైదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు



వద్దవల్లిలో తులసి మాలల అలంకరణలో శ్రీవారు



పూజలందుకున్న కోదండ రామస్వామి

సత్తెనపల్లి: ధనుర్మాసం సందర్భంగా పట్టణంలోని వడ్డవల్లి శ్రీ రామాలయం, శ్రీ వేంకటే శ్వరస్వామి దేవాలయం, రైల్వే స్టేషన్ రోడ్‌లోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వడ్డవల్లిలో తులసి మాలలతో శ్రీవారిని అలంకరించి కల్యాణ వేంకటేశ్వరస్వామి, కొదండ రామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కల్యాణ భోగ శ్రీనివాసమూర్తి అలంకారం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీల సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కళాకారుడు నాగేశ్వరరావు మృతి తీరనిలోటు

సత్తెనపల్లి: కళాకారుడు నాగేశ్వరరావు మృతి తీరని లోటును మిగిల్చిందని ప్రగతి కళామండలి గౌరవ అధ్యక్షుడు నూతలపాటి సాంబయ్య పేర్కొన్నారు. ప్రముఖ నటుడు, దర్శకుడు, డా.అక్కినేని కళాపరిషత్ నిర్వాహకులు ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కార్యక్రమాలు నిర్వహించి పలువురు కళాకారులను ప్రోత్సహించిన వై.కె.నాగేశ్వరరావు హైదరాబాదులో కన్ను మూయడంతో శనివారం ప్రగతి కళామండలి శ్రద్ధాంజలి ఘటించింది. సాంబయ్య మాట్లాడుతూ నాగేశ్వరరావుకు కళా తపస్వి శ్రీ పత్రి జగన్నాథరావు రంగస్థల పురస్కారాన్నిచ్చి ఘనంగా సన్మానించడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రగతి కళామండలి అధ్యక్షుడు కంబాల వెంకటేశ్వరరావు, కార్యదర్శి అబ్బూరి సత్యనారాయణ, జేఎల్ఎస్ శర్మ, ఆది నారాయణ, పులహరి గోవిందు, భానోజీ, పత్రి నరసింహరావు, గుండవరపు అమరనాథ్ , హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కెనాల్స్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నరిసింహరావు తదితరులు

సత్తెనపల్లి: పీడబ్ల్యూడీ వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని ఎన్ఎస్‌పీ కెనాల్స్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సత్తెనపల్లి ప్రధాన కార్యదర్శి కె.నరసింహారావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ రైట్ కెనాల్ కాలవపై ఖాళీగా ఉన్న మెయింటెనెన్స్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగస్తుల జీపీఎఫ్ కోసం అర్జీలు పెట్టుకున్న వారి ఖాతాలో వెంటనే జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి కెనాల్స్ సత్తెనపల్లి డివిజన్ కార్యాలయ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎస్.వేణుగోపాల్, ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుభాని, ఏఐటీయూసీ సత్తెనపల్లి ప్రధాన కార్యదర్శి పి.యిర్మియ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.యర్. మస్తాన్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శనగ పంటలో సస్యరక్షణ పాటించాలి

చిలకలూరిపేటటౌన్: శనగ పంటలో సస్య రక్షణ పాటించాలని జిల్లా వనరుల కేంద్రం శిక్షణా కోఆర్డినేటర్ ఎం.శివకుమారి చెప్పారు. శనివారం మండలంలోని పసుమర్రు గ్రామంలో శనగపంట పొలాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనగపంటలో అక్కడక్కడ వేరుకుళ్లు, శగనపచ్చ, పచ్చ పురుగును గమనించాలని, ఉధృతి తక్కువగా ఉంటే ఎటువంటి పురుగుమందులు వాడాల్సిన అవసరం లేదన్నారు. తూనీగలు, అక్షింతల పురుగులు, మిత్ర పురుగులు ఉండటం వలన ఎటువంటి పురుగుమందులు వాడాల్సిన అవసరం లేదన్నారు. నరసరావుపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మస్తానమ్మ, మండల ఏఓ శ్రీలత, నాదెండ్ల వ్యవసాయాధికారి హరిప్రసాద్, యడ్లపాడు వ్యవసాయాధికారి సరిత, ఏఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

గుంటూరు ఈస్ట్: మహిళ అదృశ్యంపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు...శివ నాగరాజు కాలనీ 7వ లైనులో నివసించే బొందలపాటి దేవి కుమార్తె ప్రియాంక డిసెంబరు 29న ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సింగిల్ నంబరు ఆట నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

సింగిల్ నంబరు ఆట నిర్వహిస్తున్న వ్యక్తిపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాలు.. సంజీవయ్యనగర్ 3వ లైనులో రవిచంద్ర సింగిల్ నంబరు ఆట నిర్వహిస్తున్నాడు. పోలీసులు శనివారం దాడి చేసి అతడ్ని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అతని వద్ద నుంచి రూ. 750 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఎల్‌హెచ్‌పీలకు శిక్షణ

గుంటూరు మెడికల్: స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో శనివారం మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్లకు (ఎంఎల్‌హెచ్‌పీ)లకు గుండెపోటు వచ్చినప్పుడు తక్షణమే అందించాల్సిన సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. గుంటూరు జీజీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్ట్రోక్ వచ్చి పడిపోయినప్పుడు ఛాతీపై రెండు చేతులు పెట్టి సీపీఆర్ చేయడం ద్వారా ప్రయోజనం ఉంటుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుమయాఖాన్, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్‌బాబు, డాక్టర్ గిరిధర్ పాల్గొన్నారు.

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు కృషి

నెహ్రూనగర్: నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేస్తున్నట్లు మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలిపారు. నగరంలో స్వీపింగ్ కోసం రూ. 42 లక్షలతో కొనుగోలు చేసిన యంత్రాల్ని శనివారం ఆయన నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యంత్రాల వల్ల నగరంలో త్వరితగతిన పారిశుద్ధ్య పనులు చేపట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, షేక్ సజీల, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మాచవరం: భార్య కాపురానికి రాలేదన్న మనస్తాపంతో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొన్న యువకుడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని కొత్త గణేశునిపాడులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బూసి వంశీసాగర్ (22)కు మల్లవోలు గ్రామానికి చెందిన యువతితో నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. భార్యభర్తల మధ్య మనస్పర్థలతో భార్య పుట్టింటికి వెళ్లింది. కాపురానికి రావాలని వంశీసాగర్ భార్యను కోరగా ఆమె నిరాకరించింది. ఈ క్రమంలో నెల 27న మల్లవోలు గ్రామంలో వంశీ సాగర్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.













బడ్జెట్ అంచనా
రూ.18.79కోట్లు

- పిడుగురాళ్ల మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం
- పారిశుధ్యం, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సుబ్బారావు, కమిషనర్ వెంకటేశ్వర్లు

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల మున్సిపాలిటీ 2023–24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనాను మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి 1878.95 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని అంచనాలతో బడ్జెట్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభ నిల్వ 745లక్షలు రూపాయలు ఉందన్నారు. అందుకు గాను 2475.35 లక్షలు ఈ ఆర్థిక సంవత్సరానికి ఖర్చు కాగలదని, 148.60 లక్షలు రూపాయలు మిగులు బడ్జెట్ ఉంటుందని అంచనాలను సిద్ధం చేశారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి ప్రారంభ నిల్వ 1367 లక్షలు రూపాయలు కాగా, 1871.24 లక్షలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఇందుకు గాను ఖర్చు 2493.24 లక్షల రూపాయలు ఖర్చు అయిందని పేర్కొన్నారు. ఇందులో 745 లక్షల మిగులు బడ్జెట్టు ఉందని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. పట్టణంలోని 33 వార్డులలో అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తెలియజేశారు. అదే విధంగా పట్టణంలో నీటి సరఫరా, డ్రెయినేజీ, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పట్టణ వాసులకు వినోద సౌకర్యాలు, మార్కెట్‌లు, బిల్డింగులు, కమ్యూనిటీ హాలు మరుగుదొడ్లు వంటి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మురికి వాడలను అభివృద్ధి చేయడం, ఎస్సీ, ఎస్టీ ప్రాంతాలను మెరుగు పరచడం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, దివ్యాంగులకు సహాయ, సహకారాల కోసం నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్టు సమావేశంలో మున్సిపల్ డీఈ సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయం తనిఖీ

గురజాల : స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని శనివారం పీడీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొద్ది రోజుల క్రితం సూపర్ వైజర్ ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనపై విచారణ చేపట్టారు. సిబ్బందిని, స్టాఫ్‌ను అందరిని విచారించినట్లు తెలిపారు. జరిగిన విషయాన్ని నమోదు చేసుకొని, తదుపరి విచారణ ఉంటుందని పీడీ తెలిపారు.

నగర పంచాయతీ అభివృద్ధికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ షేక్ మస్తాన్‌బీ

దాచేపల్లి : నగర పంచాయతీ అభివృద్ధిలో దూసుకుపోతోందని చైర్ పర్సన్ షేక్ మస్తాన్‌బీ పేర్కొన్నారు. ఒకటవ సచివాలయంలో కౌన్సిల్ సమావేశం శనివారం జరిగింది. నగర పంచాయతీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సభ్యులు చర్చించారు. నగర పంచాయతీ పరిధిలో కనీస మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నగర పంచాయతీ అభివృద్ధికి నిధులు తెస్తున్నారని చైర్‌పర్సన్ మస్తాన్‌బీ చెప్పారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, అంతర్గత రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కౌన్సిల్ సభ్యులు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, సాధ్యమైనంత వరకు సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొమెరబత్తిన అన్నపూర్ణ, కౌన్సిల్ సభ్యులు కొప్పుల సుబ్బమ్మ, చాట్ల క్రాంతికుమార్, శ్రీరాం పోలు, వందనపు వెంకట్రామయ్య, దేవళ్ల ప్రసన్న లక్ష్మి, మండపాటి సౌజన్య, ఈదా శశిదేవి, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ రఫీ, గుంజా వెంకట్రామయ్య, వేల్పుల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



